


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



శుక్రవారం ఏప్రిల్ 19 2024 పేజీలు : 8


ప్రచారంలో దూసుకెళ్తున్నారు తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి, ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆయనకు ప్రజలు కనీవిని ఎరుగని రీతిలో బ్రహ్మరథం పడుతున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు.గురువారం గూడూరు మండల పరిధిలోని తిప్పవరపు పాడు, నాయుడుపాలెం పంచాయతీల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకి తెదేప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

# రాష్ట్రాభివృద్ధి.. బాబుతోనే సాధ్యం

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎంగా చంద్రబాబు రావాలి

2

- తేదేపా, జనసేన, బీజేపీ, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్
- ప్రచారంలో దూసుకుపోతున్న పాశం సునీల్ కుమార్ -బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



కూటమి అభ్యర్థి పాశంకు బత్తాయి మాలలతో ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, అభిమానుల, ప్రజలు

# వచ్చేది వైసీపీ ప్రభుత్వమే.. డౌటే లేదు

## నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి స్పష్టం



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని నెల్లూరు వైసీపి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్కు వద్ద ఎన్నికల బహిరంగ సభ, ఇంటింటా ప్రచారాలను ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సీటి అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..నా సొంత గడ్డ నెల్లూరులో పోటి చేసే అవకాశం

....మిగతా 2లో

## టీడీపీతోనే యువతకు ఉపాధి, ఉద్యోగాలు

- మాజీ మంత్రి, నెల్లూరు సిటీ అభ్యర్థి నారాయణ



ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పొంగూరు నారాయణ

03

## మా తండ్రిని గెలిపించండి

- కోట ప్రజల ఋణం తీర్చుకుంటాం
- మేరుగ రేవంత్ చక్రవర్తి



ప్రజాప్రశ్న
శుక్రవారం 19 ఏప్రిల్ 2024

# రాష్ట్రాభివృద్ధి బాబుతోనే సాధ్యం : పాశిం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రచారంలో దూసుకెళ్తున్నారు తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి, ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆయనకు ప్రజలు కనీవిని ఎరుగని రీతిలో బ్రహ్మరథం పడుతున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు.గురువారం గూడూరు మండల పరిధిలోని తిప్పవరపు పాడు, నాయుడుపాళెం పంచాయతీల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకి తెదేప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. సూపర్‌సిక్స్ మేనిఫెస్టోలోని పథకాలను మహిళలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వంలోనే మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.గ్రామానికి విచ్చేసిన గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమారు కి గ్రామ నాయకులు దుద్దా రాఘవరెడ్డి. దుద్దా రాధారెడ్డి, కోటంరెడ్డి రాఘవరెడ్డి,



మనుపాటి ప్రశాంత్లు ఘనంగా స్వాగతం పలికిఆయన ఇంటింటికి వెళ్లి ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే అందించ బోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రా లను అందజేశారు. అనంతరం ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ తిప్పవరపు పాడు పంచాయతీలో రూ 75లక్షలతో 15 సీసీరోడ్లు వేయడం జరిగిందన్నారు. చంద్రన్న భీమా కింద 7మందికిరూ 5.5 లక్షలు అందించా మన్నారు. అదేవిధంగా నాయుడుపాళెం గ్రామం నందు టీడీపీహయాంలో రూ 98 లక్షలతో 16 సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీలు నిర్మించామ న్నారు.ముగ్గరికి చంద్రన్న భీమా కింద రూ.5.60లక్షలు, సీఎం రిలీఫ్ ఫండ్ కిందరూ2.17లక్షలనుఅందించామన్నారు.టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్ర భుత్వం అధికా రంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల న్నారు. ఆయన సారథ్యంలో గ్రామలు పల్లెలు బాగు పడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కరెడ్డి, కొండూరు వెంకటే శ్వర్లురాజు, వెంకటేశ్వర్లు నాయుడు, కరుణాకర్రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పల్లంపర్తి మధురెడ్డి, లక్కు కృష్ణారెడ్డి, ముమ్మడి అమరేంద్రా, గొట్టిప్రోలు పద్మాపురెడ్డి, రాఘవులు, శ్రీనివాసులురెడ్డి, శీనయ్య, సురేష్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు

**జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద పెంచలయ్య**

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు తెలుపుతుందని తిరుపతి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద పెంచలయ్య తెలిపారు. గురు వారం గూడూరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తిరుపతి జిల్లా ఇన్చార్జి మందా పెంచలయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ టిడిపి బిజెపి జనసేన కూటమి తమ మద్దతు తెలియజేశారని కూటమి అభ్యర్థుల పాశం సునీల్ కుమార్,బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. నేడు తిరుపతిలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి గూడూరు నియోజకవర్గంలో నుండి మాదిగలు తరలిరావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో శ్రీనివాసులు, సిసింద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌తో ఎన్నికల సమరానికి సిద్ధమైన ఎమ్మెల్యే సంజీవయ్య

**వైసీపీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య నామినేషన్**



**ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రమునికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నామినేషన్ తో ఎన్నికల సంబరానికి సిద్ధమయ్యారు సూళ్లూరుపేట వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య. సూళ్లూరుపేట వైఎస్సార్కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నామి నేషన్ ను సిట్టింగ్ గురువారం దాఖలు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో రిట ర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన తన నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్. చంద్రమునికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్టిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణరెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి, కట్టా సుధాకర్రెడ్డి, ఎం. సుబ్బారావు యాదవ్, ఎంపిపి అల్లూరు అనిల్కుమారెడ్డి, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తుతెలియని మహిళ దుర్మరణం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రైలు క్రిందపడి గుర్తుతెలియని మహిళ దుర్మరణం చెందిన సంఘటన గురువారం గూడూరు పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్సై కొండప్ప నాయుడు వివరాల మేరకు గురువారం వేకువజామున దాదాపు మూడింటి సమయంలో గూడూరు గుర్తుతెలియని మహిళమృతదేహం నుండి మద్రాస్ వైపు వెళుతున్న ఓ రైలులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని మహిళ 35 వయసు కలిగి ఉంటుందని ఆమె ప్రమాదవశాత్తు అదే రైలు కింద పడి మృతి చెంది ఉండవచ్చునని పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన వెల్లడించారు

# వచ్చేది వైసీపి ప్రభుత్వమే.. డౌటే లేదు





**మొదటిపేజీ తరువాయి :** కల్పించిన మా పార్టీ అధ్యక్షుడు సిఎం జగన్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను ప్రైవేటు బడులకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు.. పేద విద్యార్థుల దగ్గర బలవంతంగా ఫీజులు వసూలు చేసిన జలగలు టిడిపి అభ్యర్థులని మండిపడ్డారు. విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో, ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జగన్ ప్రభుత్వ బడులను అభివృద్ధి చేశారన్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన నారాయణను ఓడించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారంలో కనిపిస్తున్న ఆర్భాటం నిజంగా పొంగే అని నెల్లూరు జనం గ్రహిస్తున్నారని చెప్పారు. జన సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జగన్ పార్టీ తరపున లోక్ సభకు, శాసనసభకు పోటీచేస్తున్న నాది ఖలీల్ భాయ్ గెలుపు ఖాయమని నామినేషన్లకు ముందే నెల్లూరు జనం తమ విశేష ఆదరణతో చెప్పేసారాని ఆయన అన్నారు.. 16 వ వార్డు ప్రజల కోసం రూ.29.24 కోట్ల వ్యయంతో నగదు బదిలీ, నాన్ డీబీటీ పథకాల అమలయ్యాయని అన్నారు.. వార్డులో రూ.15 కోట్లతో పార్కు, రోడ్డు ప్రారంభం సహా అన్ని రోడ్ల నిర్మాణాలు చెప్పట్టామని తెలిపారు.. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పార్కు, జగదీష్ పార్కుల అభివృద్ధి రాబోయే 5 సంవత్సరాల్లో కృషి చెస్తామన్నారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ముత్తుకూరు ఫ్లైఓవర్ నుంచి చిల్డ్రన్ పార్కు వైపునకు రోడ్డు విస్తరణ చెపడతామన్నారు..హైవేను కలిపే దారిలో రోడ్డు విస్తరణ ద్వారా రాకపోకల సమస్యలను పరిష్కరించవచ్చని అభిప్రాయపడ్డారు. ఆర్య వైశ్యులకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని చెప్పారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులపై ప్రభుత్వ శాఖల దాడులు కూడా జరగలేదని ఆయన అన్నారు..నెల్లూరు ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా చేసేందుకు గాను శక్తిని వంఛను లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. భూగర్భ విద్యుత్ లైన్ లో ఏర్పాటుకు కృషి చేస్తాను దీని మూలంగా చెట్లు నరికివేత లేకుండా పచ్చదనం ఏర్పడుతుందన్నారు..ఈ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ బాగా పని చేస్తున్నారని విజయసాయి రెడ్డి కితాబునిచ్చారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, ముక్కాల ద్వారకా నాథ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 19 ఏప్రిల్ 2024

# టీడీపీతోనే యువతకు ఉపాధి, ఉద్యోగాలు

## ప్రచారంలో నారాయణ ఉద్ఘాటన



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు 53, 54 డివిజన్లలోని యువత అభివృద్ధి కోసం పాటుపడుతాననినిరుపేదల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తాననిమాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగానెల్లూరు నగరం 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ, టిడ్కో హౌసింగ్ తదితర ప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి%ఔ%ప్రచార రథంపై ప్రజలకి అభివాదం చేస్తూ ప్రచారం చేశారు. నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, కుమార్తెలు సింధూర పొంగూరు, షరణిలు మహిళా శక్తి టీం, మహిళా నాయకురాళ్లతో కలిసి ప్రచార రథానికి ముందు వెళుతూమే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసినన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. వెంకటేశ్వరపురంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో 53,54 డివిజన్లను ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలో ఎండ్ టూ ఎండ్ రోడ్లను అద్భుతంగా వేశామన్నారు. ఈ రెండు డివిజన్లు పెన్నా రివర్‌కి ఇవతల వైపు ఉండడంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేశామనిదాని కోసంగా ట్రీట్ మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం 53,54 డివిజన్ల కోసమేదాదాపు 15వేల ఇళ్లను ప్లాన్ చేశామని%ఔ%11వేల ఇళ్లకు టెండర్లు ఇచ్చామని5,400 ఇళ్లను పూర్తి చేశామన్నారు. గతంలో భగత్ సింగ్ కాలనీలో రోడ్లు అధ్వానంగా ఉండేవనిటీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీరు మా కాలనీలో రోడ్లు వేశారనిఇప్పటికి చెక్కు చెదరలేదని ప్రజలే చెబుతుండడం నిజంగా చాలా ఆనందంగా ఉందన్నారు. అయితే ఈ రెండు డివిజన్ల ప్రజల ఆర్థిక పరిస్థితి తక్కువగా ఉందన్నారు. ఎక్కువ శాతం ఆటో డ్రైవర్లు, కరెంటు పనులు, ప్లంబర్స్, చిన్న చిన్న కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వీళ్ల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం ప్రభుత్వం బాధ్యత అని తెలిపారు. ఈ రెండు డివిజన్లతోపాటు నగరంలోని మరి కొన్ని డివిజన్లలో జీవించే ప్రజల సగటు ఆదాయం చాలా తక్కువన్నారు. ఇలాంటి వాళ్లకి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని.అలాగే వారి పిల్లల చదువుకి సాయం చేయాలన్నారు.అదే విధంగా బీటెక్, ఎంటెక్ చదివిన వాళ్లకి స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. చాలా మంది వాలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరారనివారందరూ కూడా ఎంసీఏ, బీటెక్, ఎంటెక్‌లు చదివిన వారేనని చెప్పారు. ఎందుకు ఇలా ఉండిపోయారని అడిగితేసార్‌మేము ఇంకా బాగా చదువుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేదనిఅందుకే వాలంటీర్లుగా చేరామని తెలియజేశారన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటేరాష్ట్రంలో పరిశ్రమలు రావాలనివ్యాపారాస్తులు బాగా వ్యాపారాలు చేయాలనివారి వ్యాపారాలు బాగా అభివృద్ధి చెందాలని.ఇవన్నీ జరిగితే ఆటోమెటిక్‌గా ఉద్యోగాలు వస్తాయన్నారు. ఉదాహారణకి అనంతపురంలోని కియా కంపెనీయేనన్నారు. ఈ రోజుఆ పరిశ్రమ వల్లసుమారు 10వేల మంది బాగుపడ్డారన్నారు. ఇలారాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అసలు లేదని ఎద్దేవా చేశారు. మళ్లీ రాష్ట్రాన్ని గాడి పెట్టే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామనిప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ కి గుర్తుకి ఓటేసిగెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చిభారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. మేమిద్దరం సంపాదించుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదనిప్రజా సేవ చేసేందుకు వచ్చామన్నారు. మీ అందరి ఆశీస్సులతో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. అధికారంలోకి రాగానే53,54 డివిజన్లలోని యువత అభివృద్ధికి పాటుపడుతానని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

# జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



## సంజీవయ్యతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం కౌన్సిలర్ దారా రవి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోనే అభివృద్ధి సాధ్యమని నాయుడుపేట మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ దారా రవి అన్నారు.

జగన్ అన్న చెప్పాడంటే సంజీవన్న చేస్తాడంతే మాట ఇచ్చారంటే మాట తప్పారంతే మడమ తిప్పారంతే..రాష్టంలో మే 13న జరగభోవు సార్వత్రిక ఎన్నికలలో సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కిలివేటి సంజీవయ్య కి, ఎంపీ మద్దెల గురుమూర్తి కి మద్దతుగా కామిరెడ్డి రాజారెడ్డి సూచన మేరకు నాయుడుపేట మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ దారా రవి ఆశ్వర్యంలో 69,70, భూతులలో ప్రచారం గురువారం చెప్పటూరు. ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలు వివరించుతూ ప్రచారం చేపట్టారు. ప్రతి ఓటరుకు రెండు ఓట్లు ఉంటాయని రెండు ఓట్లు వైసీపీ అభ్యర్థులకు వేసి సంజీవన్న ను, గురుమూర్తి గార్లను ఆకాండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఆయన వెంట రాముడెడ్డి,రాఘవరెడ్డి, శరత్,ఇమానియల్,నవీన్ చరణ్ నరసింహా పరందామయ్య భారతమ్మ, షాజిల, నాగరాజు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి
- ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి
- ప్రారంభం రోజు నిల్ నామినేషన్లు
- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తుతో సర్వం సిద్ధం చేశామని గూడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 19 ఏప్రిల్ 2024

# మా భూమి మాకు ఇప్పించండి డీఎస్పీ సార్

▸▸ **సూర్యనారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసిన బాధితులు**

**చిల్లకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిల్లకూరు మండలం పల్లమాల గ్రామానికి చెందిన బాధితురాలు బల్లి వజ్రమ్మ నా భూమిని నా సొంత బంధువులు మరో కొంతమంది భూస్వాములు కలిసి మా అనుభవంలో ఉన్న భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని పల్లమాల గ్రామానికి చెందిన బల్లి వజ్రమ్మ ఆమె కుటుంబ సభ్యులు కలిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు.స్థానిక పోలీసులు తమకు న్యాయం చేయలేదని తమరైనా మా సమస్య పరిష్కరించాలని బాధితులు డిఎస్పీని వేడుకున్నారు..పల్లమాల గ్రామంలో నా భర్త ద్వారా నాకు సంక్రమించిన సాగు భూమి లో వరి సాగు చేపట్టామని.. పొలంలో పనులు చేసుకుంటుండగా ఎదుంబాక అశ్విన్ రెడ్డి మరి కొంతమందితో కలిసి తమపై వరి కోత మిషన్ పంపి చంపేస్తామని దౌర్జన్యం చేశారని బాధితులు వాపోయారు...వరి కోత యంత్రం తో పైరును బలవంతంగా కోసి సుమారు లక్ష రూపాయల విలువైన వరి ధాన్యాన్ని దౌర్జన్యంగా తీసుకువెళ్లారని అన్నారు... సదరు విషయమై చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన స్పందించలేదని గోడు వెళ్లబోసుకున్నారు. నా భర్త ద్వారా నాకు సంక్రమించిన ఆస్తిని నెల్లూరు పల్లి కి చెందిన అశ్విన్ రెడ్డి ఆక్రమించుకోవాలని తమ బంధువులను అడ్డుపెట్టుకుని తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని డిఎస్పీ కి విన్నవించారు.ఈ విషయం పై గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పై వారిపై ఐపి



డిఎస్పి సూర్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

నెం.1/24,%జూా% 1/2024 పిటిషన్ నందు సదరు కోర్టు వారు చిల్లకూరు పోలీస్ వారికి పోలీస్ లకు ఎయిడ్ ఆదేశాలు జారీ చేశారన్నారు.కోర్టు వారి ఆదేశాలను చిల్లకూరు పోలీసు వారు 10/1/24 తీసుకొని ఉన్నారు, కోర్టు అనుమతి వచ్చిన తర్వాత తమ పొలంలో వరి సాగు చేపట్టామని అన్నారు... సదరు విషయం కోర్టు పరిధిలో ఉన్నా కూడా లెక్కచేయకుండా తమ భూమిని లాక్కునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు డిఎస్పీని కోరారు ఈమె వెంట కొడుకు బల్లి శ్రీనివాసులు కుమార్తె బల్లి రమణమ్మ ఉన్నారు.

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



▸▸ **వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్**

▸▸ **రాష్ట్రం ప్రగతి బాటలో నడవాలంటే జగనన్న రెండోసారి సీఎం కావాలి'**

**రాము -గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు అండగా ఉంటానని గూడూరు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతామని గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు . గూడూరు నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారు. ఏ గ్రామానికి, ఏ ఇంటికి వెళ్లిన ఆయన కు మహిళలు వీర తిలకం దిద్ది, విజయం నీదే అంటూ ప్రజలు ,మహిళలు ఆశీర్వదిస్తున్నారు జగనన్న ఆశీస్సులతో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న తనను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. గురువారం చిల్లకూరు మండల పరిధిలోని ఏరూరు, పొన్నవోలు, చింతవరం గ్రామాల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన మురళీధరకు స్థానిక పార్టీ నాయకులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికలపై సమీక్షించారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధిని వివరించారు. సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ప్రజలంతా అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం జగన్ నాకు తీరని అన్యాయం చేశాడు: వెలగపల్లి

**గూడూరు ప్రతినిధి రాము (ప్రశ్న న్యూస్) :** సీఎం జగన్ తనకు తీరని అన్యాయం చేశాడని తిరుపతి పార్లమెంటు బిజెపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. వాకాడులో ఆయన మాట్లాడుతూ. ఐదేళ్లు ఎంపీగా, ఐదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తనను.ఎవరో మాటలు విని తనకు టికెట్ ఇవ్వలేదని అన్నారు. దీంతో తాను బీజేపీ తరపున తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. తనను గెలిపిస్తే గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తానన్నారు.

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పట్టణంలో శుక్రవారంమంచినీటి సరఫరాకు అంతాయం ఏర్పడుతుందని మునిసిపల్ కమీషనర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సైదాపురం మండలం కలిచేడు వద్ద గూడూరుకు నీటిని సరఫరాచేసే పైప్ లైన్ల లీకేజీ కారణంగా శుక్రవారం పట్టణంలో పూర్తి స్థాయిలో మంచినీటి సరఫరా జరగదన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపడతామన్నారు. లీకేజీ పైపులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని మునిసిపల్ కమీషనర్ తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

▸▸ **కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి**





నామినేషన్ దాఖలు చేసిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**కోవూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి, భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో నిరాడంబరంగా కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి%ూ% రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె తహసీల్దార్ కార్యాలయ బయట మీడియాతో మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మరో వైపు అంతకు ముందు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైసీపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కూడా ఇవాళే నామినేషన్ దాఖలు చేస్తుండటంతో ఆయన మద్దతు దారులు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న టిడిపి కార్యకర్తలకు, వైసీపి కార్యకర్తలకు కొద్ది సేపు వాగ్వాదం చోటుచేసుకోగా పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాల వారిని అక్కడి నుండి చెదరగొట్టారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 19 ఏప్రిల్ 2024

# మా తండ్రిని గెలిపించండి




- కోట ప్రజల ఋణం తీర్చు కుంటాం మేరీగ రేవంత్ చక్రవర్తి
- జగనన్నను గెలిపించుకుందాం
- కోట లో నల్లపరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం
- కోట లోని నార్త్ గిరిజన కాలనీ, దళిత వాడలో ఎన్నికల ప్రచార జోరు
- ఎన్నికల ప్రచారంకు భారీ ఎత్తున తరలివచ్చిన జన సమూహం
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గూడూరు నియోజకవర్గ - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెరిగ మురళీధర్ తనయుడు మేరీగ రేవంత్ చక్రవర్తి
- ఎన్నికల ప్రచారంలో అడుగడుగున మహిళలు నీరాజనాలు
- వినోద్ రెడ్డి,మేరీగ రేవంత్ చక్రవర్తి లకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు
- జగనన్నను సియం మరోసారి గెలిపించుకుందాం- గూడూరు -ఎమ్మెల్యే గా మురళీన్న ను గెలిపించుకుందాం:వినోద్ రెడ్డి
- ఎమ్మెల్యే గా మురళీన్న ను గెలిపిద్దాం -అభివృద్ధి కీ బాటలు వేద్దాం
- కోట నల్లపరెడ్డి అడ్డ :మేరీగ రేవంత్ చక్రవర్తిలి
- వినోద్ రెడ్డి ఆత్మీయతను మరువలేము
- మా తండ్రిని గెలిపించండి కోట ప్రజల ఋణం తీర్చు కుంటాం: :మేరీగ రేవంత్ చక్రవర్తి

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, సంక్షేమ పథకాలు అందరికీ అందాలన్నా రాబోయే ఎన్నికలలో సియం గా జగన్మోహన్‌రెడ్డిని, గూడూరు ఎమ్మెల్యే గా మేరీగా మురళీధర్ లను గెలిపించుకోవాలని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి జిల్లా, కోట మండలం కోట పట్టణంలోని నార్త్ గిరిజన కాలనీ, దళిత వాడలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎన్నికల ప్రచారం చెపట్టారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైసిపి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెరిగ మురళీధర్ తనయుడు మేరీగ రేవంత్ చక్రవర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మెరిగ రేవంత్ చక్రవర్తి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి లకు నార్త్ గిరిజన కాలనీ, దళితవాడలోని మహిళలు, ప్రజలు అడుగడుగున నీరాజనాలు పలుకుతూ మంగళ హారతులతో మంగళవాయిద్యాల తో ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో వందలాదిగా మహిళలు పాల్గున్నారు. అనంతరం ఇంటి ఇంట ప్రచారం చేపట్టి వైకాపా మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు పొందుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



మెరిగ రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ కోట నల్లపరెడ్డిల అడ్డ అని మరోసారి నిరూపించారు. కోట లోనినార్త్ గిరిజన కాలనీ, మాలవాడ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మహిళలు అడుగడుగుల నీరాజనాలు పడుతూ ఘన స్వాగతం పలకడం చాలా సంతోషం గా,ఆనందంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గూడూరు ఎమ్మెల్యేగా మెరిగ మురళీధర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. అనంతరం నల్లపరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా మేరీగా మురళీధర్ ను గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయుకులు, కార్యకర్తలు, నల్లప రెడ్డి అభిమానులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.